# Eenadu

## పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు ప్రిలిమ్స్, మెయిన్స్!

ఈనాడు, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 1,054 పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-4) పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ త్వరలో ప్రకటన జారీ చేయబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం 1,000 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. మరో 54 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు ప్రిలిమ్స్, మెయిన్స్ నిర్వహించాలన్న ఆలోచనలో ఏపీపీఎస్సీ ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం జిల్లాల వారీగా భర్తీ వివరాలను వెల్లడించారు.

| జిల్లా | పోస్టులు |
|---|---|
| శ్రీకాకుళం | 59 |
| విజయనగరం | 47 |
| విశాఖ | 96 |
| తూర్పుగోదావరి | 100 |
| పశ్చిమగోదావరి | 75 |
| కృష్ణా | 40 |
| గుంటూరు | 83 |
| ప్రకాశం | 41 |
| నెల్లూరు | 105 |
| అనంతపురం | 90 |
| కర్నూలు | 75 |
| కడప | 70 |
| చిత్తూరు | 119 |